జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



4

## పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 342 బుధవారం 22 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



### ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ

# ఎన్‌కౌంటర్..!

**ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి**

**చలపతి సహా పలువురు అగ్రనేతలను మట్టుబెట్టిన బలగాలు**

**రాయపూర్,**జనవరి 21 (జర్నలిస్ట్ వార్త): ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ప్రధాన మావోయిస్టులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నారు. చిత్తూరు జిల్లావాసి అయిన చలపతిపై ప్రభుత్వం గతంలో రూ.కోటి రివార్డు ప్రకటించింది. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 16కు చేరిందని పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.

మిగతా 2లో



## శాసనసభల గౌరవం పెంచేలా చూడాలి

**అవసరమైతే ప్రవర్తనా నియమావళి నిర్దేశించాలి**

**లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా పిలుపు**



పాట్నా,జనవరి 21(జర్నలిస్ట్ వార్త): శాసనసభల గౌరవం పరిరక్షణ నిమిత్తం రాజకీయ పార్టీలు తమ శాసనకర్తలకు ఒక ప్రవర్తన నియమావళిని నిర్దేశించాలని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా పిలుపు ఇచ్చారు. పాట్నాలో 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌లో మంగళవారం ఓమ్ బిర్లా ప్రసంగిస్తూ, రెండు రోజుల సంప్రదింపుల అనంతరం చర్చకు ప్రధాన కేంద్రంగా శాసనసభలను చేయాలని సభాపతులు తీర్మానించారని తెలియజేశారు. 'శాసనసభల గౌరవం పరిరక్షణలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి. రాజకీయ పార్టీలు తమ శాసనకర్తల కోసం ప్రవర్తన నియమావళిని రూపొందించినపప్పుడే ఇది సాధ్యం అవుతుంది' అని బిర్లా స్పష్టం చేశారు. పలు శాసనసభలలో పదే పదే అంతరాయాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ వినియోగం ద్వారా శాసనసభల పని తీరులో మరింత సామర్థ్యాన్ని తీసుకురావలని కూడా సభాపతులు తీర్మానించినట్లు లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. మిగతాది 2లో...

## కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**సరూర్‌నగర్ ఠాణా పరిధిలోని అలకనంద ఆసుపత్రిలో దర్జాగా సాగుతున్నకిడ్నీల మార్పిడి శస్త్రచికిత్సలు**

**యూరాలజిస్ట్ లేకుండానే ఆపరేషన్లు**

**డిఎంహెచ్ఒ దాడిలో బయటపడ్డ దారుణాలు ఆసుపత్రి సీజు**

2లో.




## కాళేశ్వరం కార్పొరేషన్‌కు నిధులు ఎలా ఇచ్చారు?

**ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రామకృష్ణారావునునిలదీసిన జస్టిస్ పిసిఘోష్ కమిషన్**

**గంటన్నరపాటు సాగిన విచారణ 24ప్రశ్నలను సంధించిన కమిషన్**

హైదరాబాద్ : ఆర్థికశాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎ దుట హాజరయ్యారు. ఆయనను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. ఇప్పటికే రామకృష్ణారావు స మర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్ లు, బడ్జెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. డిపిఆర్ లేకుండా నిధులు ఎలా సమకూర్చారని ప్రశ్నించా రు. మిగతాది 2లో...



## ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

**పక్కాగా తెలంగాణ భూ భారతి అమలు**

**అధికారులతో సమీక్షలో సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్,,జనవరి 21(జర్నలిస్ట్ వార్త):



తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టంలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని సిఎస్ శాంతికుమారి అన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 పై మంగళవారం సచివాలయంలో వర్క్ షాప్ నిర్వహించారు. మిగతాది 2లో...

## దావోస్‌లో తెలంగాణ

# పెట్టుబడుల వేట

**కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు**

**- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం**

హైదరాబాద్,జనవరి 21(జర్నలిస్ట్ వార్త): కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. మిగతాది 2లో...






2లో

**కశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పులు..**

## ఏపీ జవాన్ మృతి

- సోమవారం ఉగ్రవాదులు, జవాన్ల మధ్య ఎదురుకాల్పులు
- ఏపీ జవాను కార్తీక్ కు బుల్లెట్ గాయాలు
- చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస
- జవాన్ కార్తీక్ మృతి పట్ల చంద్రబాబు, జగన్ సంతాపం

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం



**రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది**

**ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు**

హైదరాబాద్,జనవరి 21(జర్నలిస్ట్ వార్త): ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై మిగతాది 2లో...

## టాలీవుడ్‌లో కలకలం..

**దిల్‌రాజు ఇళ్లు, కార్యాలయాలపై ఐటీ దాడులు**



2లో

## నలుపు సిరాతో రాసే చెక్కులు చెల్లవు.. : ఆర్బీఐ క్లారిటీ



జనవరి 21(జర్నలిస్ట్ వార్త):
కొత్త ఏడాదిలో ఽజనవరి 21ప్రజావినికిడికొత్త రూల్.. ఆర్బీఐ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది.. నలుపు సిరాతో రాసే చెక్కులు చెల్లుబాటు కావనే ప్రచారంపై ఆర్బీఐ స్పందించింది. ఆర్బీఐ పేరిట జరుగుతున్న ప్రచారం తప్పని, ఎలాంటి ఉత్తర్వ్యులూ వెలువరించలేదని పేర్కొంది. చెక్కులపై రాతకు సంబంధించి ఆర్బీఐ ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలూ జారీ చేయలేదని స్పష్టంచేసింది.

## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

**(మొదటి పేజి తరువాయి)**

ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తెల్లవారుజామున జరిపిన గాలింపులో మరో 14 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో వెయ్యి మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది.మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని ఆయన తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ లాంటిదన్నారు. మన భద్రతా బలగాలకు ఇదో గొప్ప విజయం అని అమిత్ షా వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో నక్సలిజం చివరి దశలో ఉందని ఎద్దేవా చేశారు. సీఆర్పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని షా చెప్పారు. అయితే, ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో జనవరి 19వ తేదీ రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతుంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 16 మంది మావోలు మరణించగా.. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురుపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డూ, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

## శాసనసభల గౌరవం పెంచేలా చూడాలి

**(మొదటి పేజి తరువాయి)**

1947 నుంచి ఇప్పటి వరకు జరిగిన పార్లమెంటరీ చర్చలను రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్‌లో గుర్తించిన 22 భాషల్లో పార్లమెంట్ త్వరలో అందుబాటులోకి తీసుకురాగలదని బిర్లా ప్రకటించారు. శాసనసభలు కూడా 1947 నుంచి జరిగిన చర్చలను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో లభ్యమయ్యేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఇందు కోసం పార్లమెంటరీ సెక్రటేరియల్ నుంచి సాంకేతిక సహాయం అందజేయగలమని ఆయన హామీ ఇచ్చారు. అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌క బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ శాసన మండలి చైర్మన్ అవధేశ్ నారాయణ్ సింగ్ ప్రభృతులు హాజరయ్యారు.

## కశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పులు.. ఏపీ జవాన్ మృతి

జనవరి 21ప్రజావినికిడి,
జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులు మరో సైనికుడిని పొట్టనబెట్టుకున్నారు. సోమవారం ఉగ్రవాదులకు, జవాన్లకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ జవాను చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఎక్కడికక్కడ పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేసినా, కేంద్ర బలగాలతో నిరంతర పహారా కాస్తున్నా జమ్మూ రీజియన్ లో ఉగ్రమూకలు రెచ్చిపోతూనే ఉన్నాయి. ఉగ్రవాదుల కదలికలపై సమాచారంతో సోమవారం నార్త్ జమ్మూకశ్మీర్ లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలోనే ఉగ్రవాదులకు, జవాన్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన జవాను పంగల కార్తీక్ కు బుల్లెట్ గాయాలయ్యాయి.గాయపడ్డ కార్తీక్ ను తోటి సైనికులు హుటాహుటిన ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కాగా, చిత్తూరు జిల్లాలోని బంగారు పాల్యం మండలం రాగి మానుపెంట గ్రామానికి చెందిన పంగల కార్తీక్ 2017లో ఆర్మీలో చేరారు. కార్తీక్ మరణవార్తతో రాగి మానుపెంట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కార్తీక్ ఇటీవల దీపావళి పండుగకు ఇంటికి వచ్చి వారం రోజుల పాటు ఊరిలో సరదాగా గడిపారు. తిరిగి మే నెలలో ఇంటికి వస్తానని చెప్పి కార్తీక్ డ్యూటీకి వెళ్లారని గ్రామస్థులు తెలిపారు.జమ్మూకశ్మీర్ లో నిన్న సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందారు. బంగారువాండ్లపల్లె మండలం ఎగువ రాగిమానుపెంటకు చెందిన కార్తీక్ ముష్కరులను ఎదుర్కొంటూ తీవ్రంగా గాయపడి వీరమరణం చెందారు. ఆయన మృతి పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ సీఎం జగన్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. కార్తీక్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు సంతాపం ప్రకటిస్తూ... ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ స్పందిస్తూ... కార్తీక్ చూపించిన ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఈ కష్ట సమయంలో కార్తీక్ కుటుంబానికి అండగా నిలుద్దామని చెప్పారు. కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## టాలీవుడ్‌లో ఐటీ అధికారులు సోదాలు

జనవరి 21(జర్నలిస్ట్ వార్త):
'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా హిట్‌తో సంబరాలు చేసుకుంటున్న ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్‌రాజుకు ఆదాయపన్నుశాఖ అధికారులు షాకిచ్చారు. ఈ ఉదయం ఆయన ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలకు దిగారు. మొత్తం 55 బృందాలు రంగంలోకి దిగి ఏక కాలంలో 8 చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని దిల్‌రాజు ఇళ్లతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితారెడ్డి నివాసాల్లోనూ తనఖీలు కొనసాగుతున్నాయి. అంతేకాదు, ఆయన వ్యాపార భాగస్వాముల ఇళ్లలోనూ తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానిత పత్రాలను తనఖీ చేస్తున్నారు.

## ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

**(మొదటి పేజి తరువాయి)**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతో పాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్ధవంత మైన వ్యవసాయ భూ పరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో్ర అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు.

# కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**సరూర్‌నగర్ ఠాణా పరిధిలోని అలకనంద ఆసుపత్రిలో దర్జాగా సాగుతున్నకిడ్నీల మార్పిడి శస్త్రచికిత్సలు**

**యూరాలజిస్ట్ లేకుండానే ఆపరేషన్లు**

**డిఎంహెచ్ఒ దాడిలో బయటపడ్డ దారుణాలు ఆసుపత్రి సీజు**




ఎల్‌బినగర్:జనవరి 21(జర్నలిస్ట్ వార్త):
హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్ గుట్టు రట్టు చేసిన సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో 9 పడక ల అలకనంద మల్టీ ఆసుపత్రి పేరు మీద అనుమతి తీసుకుని నడిపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్‌రావు , ఎల్బీనగర్ ఏ సీపీ కృష్ణయ్య, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి, డీప్యూటీ డిఎంహెచ్‌ఓ గీతా, సరూర్‌నగర్ ఆసుపత్రి వైద్యురాలు అర్చనలు కలసి ఆసుపత్రిపై దాడి చేసి సీజ్ చేశారు. డిఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ కిడ్నీలు మార్పిడి జరుగుతుందన్న సమాచారంతో ఆసుపత్రిపై పోలీసులు సహకారంతో దాడి చేశామని తెలిపారు. ఆసుపత్రిలో యురాలజిస్ట్ లేకుండా ఆసుపత్రిలో కి డ్నీ లు మార్పిడి చేస్తున్నారని,ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జన్ వైద్యుడు, ఫిజిషయన్ మాత్రమే ఉన్నారని, కజకిస్థాన్‌లోచదివిన ఓ వైద్యుడు పేరు మీద ఆసుపత్రి అనుమతి తీసుకున్నారని తెలిపారు. ఆసుపత్రిలో సుమంత్ అనే వ్యక్తి ఉన్నాడని అతని విచారణ చేపట్టగా నాకు ఏమి తెలియదని తెలిపారని పేర్కొన్నారు. ఇద్దరు కర్ణాటక, ఇద్దరు తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వారు ఆసుపత్రిలో కిడ్నీలు మార్పిడి చేసుకున్నారని, ఇద్దరి దగ్గర కిడ్నీ తీసుకుని ఇద్దరికి అమర్చినట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న నలుగురిని గాంధీ ఆసుపత్రికి తరలించామన్నారు. వైద్యులు ఇక్కడి నుంచి పరారయారని, వెంటనే ఆసుపత్రిని సీజ్ చేశామన్నారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధితులల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నట్లు సమాచారం.

పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని డాక్టర్లను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. సరూర్‌నగర్‌లోని అలకనంద హాస్పిటల్‌లో చట్టవిరుద్ధంగా జరుగుతున్న కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల నుంచి వివరాలు తెప్పించుకుని పరిశీలించారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న డాక్టర్లు, హాస్పిటల్ యాజమాన్యం, ఇతర వ్యక్తులను ఉపేక్షించొద్దని, చట్ట ప్రకారం కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు హాస్పిటల్స్‌లో తనిఖీలు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలు కోసం ఆరోగ్యశాఖ అధికారులతో ఇదివరకే టాస్క్‌ఫోర్స్ కమిటీలను నియమించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీలు మరింత పకడ్బంధీగా పనిచేయాలని, ఇలాంటి వ్యవహారాలను నిరోధించేలా కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్‌లో జరిగే ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని పోలీస్ ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. అలకనంద హాస్పిటల్ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

**(మొదటి పేజి తరువాయి)**

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# కాళేశ్వరం కార్పొరేషన్‌కు నిధులు ఎలా ఇచ్చారు?

**(మొదటి పేజి తరువాయి)**

కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అ ని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బా ధ్యత ప్రభుత్వానిదేనని రామకృష్ణారావు తెలిపారు. ప్రాజె క్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని క మిషన్ ముందు చెప్పారు.ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని కమిషన్ పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.

గంటన్నరకు పైగా సాగిన కమిషన్ విచారణ :
దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు. రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా అని రామకృష్ణను కమిషన్ ప్రశ్నించగా కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. డిజైన్లను అప్రూవల్ చేసే సమయంలో నిబంధనలు పాటించలేదని కమిషన్ ప్రశ్నించగా ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీతో ఎప్పుడూ సమావేశం కాలేదని, కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు రామకృష్ణారావు చెప్పారు. ప్రాజెక్ట్ తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాటించలేదని కమిషన్ అడిగింది. అలాగే అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పాలసీస్ పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా దానికి రామకృష్ణారావు తెలియదని సమాధానం ఇచ్చారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్ ప్రాపర్‌గా కేబినెట్ ముందుకు రాలేదని, నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని కమిషన్ అడిగింది. నిబంధనలు పాటించకుండా విడుదల చేసిన నిధుల రికార్డులను రామకృష్ణారావుకు కమిషన్ చూపించింది. ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులను సరిగా మెయింటెయిన్ చేయలేదని కమిషన్ ప్రశ్నించగా ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని రామకృష్ణ తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో రూ.7382 ప్రిన్సిపల్ అమౌంట్‌కు రూ.6519 కోట్ల వడ్డీ చెల్లించామని ఆయన వెల్లడించారు. 9 నుంచి 10.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని కమిషన్‌కు రామకృష్ణా రావు తెలిపారు.

కాగా గతంలోనే ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు, ఇంజనీర్లతో అఫిడవిట్‌లను కమిషన్ తీసుకుంది. ఆ అఫిడవిట్‌లను ముందు పెట్టుకునే కమిషన్ బహిరంగ విచారణ చేస్తోంది. గత జూలైలోనే విచారణకు రావాల్సిందిగా రామకృష్ణారావుకు కమిషన్ నోటీసులు ఇచ్చింది. అయితే అప్పట్లో బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆ ప్రిపరేషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని రామకృష్ణ చెప్పగా ఆయనకు కమిషన్ మినహాయింపు ఇచ్చింది. తిరిగి సోమవారం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషన్ ఎదుట రామకృష్ణారావు హాజరయ్యారు. 2 గంటలకు ప్రారంభమైన విచారణ 3:45 గంటలకు ముగిసింది.ఇదిలా ఉండగా మంగళవారం అన్నారం బ్యారేజీ నిర్మించిన నవయుగ కంపెనీ ప్రతినిధులను విచారణకు పిలిచారు. ఈ సంస్థకు సంబంధించిన ముగ్గురిని కమిషన్ విచారించనుంది. బుధవారం మేడిగడ్డ బ్యారేజీ నిర్మించిన ఎల్‌అండ్ కంపెనీ ప్రతినిధులను విచారించనుంది. గురువారం సుందిళ్ల బ్యారేజీ కట్టిన ఆఫ్కాన్స్ కంపెనీ ప్రతినిధులను విచారణకు పిలవాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భావిస్తోంది.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

**(మొదటి పేజి తరువాయి)**

బీఆర్‌ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.

## గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు

**-అర్హులకు మొండిచేయి గందరగోళంగా లబ్ధిదారుల పేర్లు**





తల్లాడ/జనవరి21(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం నాలుగు పథకాల అమల్లో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. వాటిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హుల లిస్టు బయటకు రావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ఆత్మీయ భరోసాలు భాగంగా భూములు ఉన్నవారికి సైతం పేర్లు వచ్చాయని, అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారుల జాబితా రాలేదని గ్రామస్తులు వాపోయారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కూడా గతంలో ఇల్లు, భూములు, ఆర్థికంగా ఉన్నావారి పేర్లే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వర్గానికి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు వచ్చిందని, వాటిని పరిశీలించి అధికారులు అర్హులైన జాబితాను తయారు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బిల్లుపాడు గ్రామంలో గ్రామసభ విజయవంతం





తల్లాడ/జనవరి22(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో గ్రామసభ విజయవంతంచేశారు. గ్రామములో ,తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 21 నుండి 23వ తారీకు వరకు జరిగే గ్రామ సభలలో గ్రామ సభను స్పెషల్ ఆఫీసర్ దామోదర్ ప్రసాద్ అధ్యక్షత గా హాజరై మాట్లాడుతూ నాలుగు అంశాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అంశాల పై గ్రామసభ నిర్వహించారు. గ్రామ సెక్రెటరీ సాయి కుమార్, నాలుగు అంశాలను అర్హులైన వారి పేర్లు చదివి వినిపించారు. అనంతరం వారు ఈరోజు నుండి అర్హుల జాబితాలో పేర్లు రానివారు తిరిగి మరల అప్లై చేసుకోవచ్చు అని త్వరలో అందరికీ పూర్తి జాబితా వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ ప్రసాద్ ,సాయికుమార్, ఏ,ఈ మాధవి, జక్కంపూడి కిషోర్, రామ్ అప్పారావు, రమేష్, కృష్ణయ్య ,శ్రీనివాసరావు ,సుభద్ర, ప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఫీల్డ్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వివోఏలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఊకల్ గ్రామ సభ



రాయపర్తి/జనవరి 21(జర్నలిస్ట్ వార్త):రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలపై నిర్వహిస్తున్న గ్రామసభను మంగళవారం మండలంలోని ఊకలు గ్రామంలో ఏర్పాటు చేశారు. గ్రామ సభ అధ్యక్షుడిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య మహేందర్ నిర్వహించగా.. ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి విచ్చేసి సభలో పాల్గొన్నారు. గతంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల జాబితాను కార్యదర్శి మహేందర్ గ్రామస్తులకు చదివి వినిపించారు. దీంతో పలువురు తమ పేర్లు రాలేదని ఒక్కరిదరు అన్నారు. దాంతో వారి సందేహాలకు కార్యదర్శి పూర్తిస్థాయిలో అవగాహన పరుస్తూ సమాధానాలు తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులో వచ్చే టెక్నికల్ సమస్యల గురించి ప్రజలకు వివరించారు. కొందరికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, వారి పేర్లు వస్తున్నాయని గ్రామస్తులు కొందరు వాఖ్యానించగా క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతాయని వారికి అర్థమయ్యే విధంగా కార్యదర్శి వివరించారు. అర్హులు ఎవరైనా ఉంటే సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అందులో కొన్ని పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని ఉపోద్ఘాటించారు. గ్రామ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్ గ్రామంలో ప్రతి ఒక్కరి పేరును సంబోధించి మాట్లాడుతూ రసాభాసగా మారుతునున్న గ్రామసభను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సభలో ఏఈఓ క్రాంతి కుమార్, రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ అరుణ, బాలాజీ జిపి కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా సఖి కేంద్రం



రాయపర్తి/జనవరి 21(జర్నలిస్ట్ వార్త): సఖి కేంద్రం మహిళలకు అండగా ఉంటుందని జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనిలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పని చేసే మహిళలపై అఘాయిత్యాలు జరిగినపుడు చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని సూచించారు.సమాజంలో బాల్య వివాహాల నిర్మూలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ పావని, సీ ఏ యాకయ్య,ప్రవంతి,మంగమ్మ,సారమ్మ,మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



రాయపర్తి/జనవరి 21(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఊకల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ సుధారాణి అన్నారు. మంగళవారం మండలంలోని కొండూరు, ఊకల్ లో గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లకు ప్రజలందరూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజా పాలన అనేది నిరంతర ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు లబ్ధి అందేలా ప్రతి అర్హులైన లబ్ధిదారునికి పథకం చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకునేవారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి కావ్య,ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ యాకూబ్,జూనియర్ అసిస్టెంట్ అరుణ,పంచాయతీ కార్యదర్శులు రాజు,మహేందర్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కల్లాల్లో ఉన్న మిర్చిని ఎత్తుకెళ్లిన దొంగలు





తల్లాడ జనవరి21(జర్నలిస్ట్ వార్త):
కల్లాల్లో ఉంచిన మిర్చీని దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన సోమవారం తల్లాడలో చోటుచేసుకుంది. తల్లాడకు చెందిన రైతు, తల్లాడ మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి తల్లాడలోని కేతినేని థియేటర్ నుండి గూడెం వెళ్లే రహదారిలో రెండు ఎకరాల న్నర మిర్చిని సాగు చేశారు. ఈ నేపథ్యంలో పంటచేతికి రావడంతో ఆదివారం కూలీలతో మిర్చిని కోసి చేను పక్కన కల్లాల్లో ఆరబోశారు. దీంతో ఆ రహదారులో వెళ్లే దొంగలు రాత్రి వేళల్లో సుమారు ఐదు బస్తాల మిర్చిని ఎత్తుకెళ్లారు. కూలీలతో మిర్చి కోసి ఆరబోసి రాత్రి సమయంలో ఇంటికి మంగళవారం వెళ్లిన సదరు రైతు శ్రీనివాస రెడ్డి తెల్లవారుజామున వచ్చి చూసేసరికి ఐదు బస్తాలు మాయమయ్యాయి. సుమారు రెండు క్వింటాల మిర్చిని చోరీ చేశారు. కేతినేని థియేటర్ రోడ్ లో వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో ఇదే అదునుగా భావించిన దొంగలు రాత్రివేళ వచ్చి మిర్చిని చోరీ చేశారు. గమనించిన రైతు ఈ విషయం తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

### రైతులు అప్రమత్తంగా ఉండాలి..

**శ్రీనివాస రెడ్డి**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దొంగలు చోరీ చేస్తున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాసరెడ్డి తెలిపారు. అవసరమైతే రాత్రి వేళల్లో కల్లాల వద్ద నిద్రించాలని పేర్కొన్నారు. పోలీసులు కూడా ఈ ప్రాంతంలో రహదారులు వెంట ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.

### నిఘా పెంచుతాం..

**తల్లాడ ఎస్సై కొండలరావు**

మిర్చి చోరీకి గురైన విషయం తమ దృష్టికి వచ్చిందని, మండలంలో నిఘాను, పెట్రోలింగ్ పెంచుతామని పేర్కొన్నారు. ఆ పరిధిలో సీసీ కెమెరాలు ఉంటే పరిశీలిస్తామన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

## మాదిగ దండోరా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



సత్తుపల్లి /జనవరి21(జర్నలిస్ట్ వార్త): మాదిగ దండోరా కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోట రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి లో మాదిగ యువ బృందం మాదిగ యువనేత సింగిపోకు రాము అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గ యువ మాదిగ బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి , ఆర్కే ఫౌండేషన్ అధినేత మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖు నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మాదిగ యువత పాల్గొని విజయవంతం చేయాలని , మాదిగ జాతి బిడ్డలు కులం అని చూడకుండా మేధావి వర్గం అందరు పాల్గొని ఉత్సాహంగా డప్పు కొడుతూ మాదిగ మా జాతి గురించి, మాదిగ జాతి బిడ్డల గురించి హేళనగా మాట్లాడితే వారికి చావు డప్పు కొడతామని ఆయన హెచ్చరించారు. మాదిగ ప్రజలు విద్యావంతులు యువత పాల్గొని ఫిబ్రవరి 7 తారీఖు జరిగే కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ నడిబొడ్డు మీద మన జాతి సత్తా చాటుదాం అని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోట రాజ్ కుమార్, వలపల మల్లేష్,గౌడవెల్లి వేణుగోపాల్, దడ్డ ప్రసన్నకుమార్, డొక్క కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన విగ్రహ కమిటీ అధ్యక్షునిగా శేషరాజు శ్రీనివాస్,

**- జిల్లా గౌరవ అధ్యక్షులు కోమల్ల గురువయ్య,**



నలగొండ/జనవరి21(జర్నలిస్ట్ వార్త): శాలివాహన విగ్రహ కమిటీ అధ్యక్షునిగా శేషరాజు శ్రీనివాస్,జిల్లా గౌరవ అధ్యక్షులు కోమల్ల గురువయ్య లను ఎన్నుకొన్నారు.తెలంగాణ కుమ్మర శాలివాహన సంఘం నల్గొండ జిల్లా నాయకులు మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు హెడ్ కోటర్ లో క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం శాలివాహన చక్రవర్తి విగ్రహ కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు శేషరాజు శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షులు కోమల్ల గురువయ్య,జిల్లా అధ్యక్షులు సలికంటి రాములు, ఉపాధ్యక్షులు మలికంటి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు , రాష్ట్ర కార్యదర్శి మలికంటి రేణు బాబు, సలికంటి సత్యం కోశాధికారి మాచర్ల దాసు, ప్రధాన కార్యదర్శి వెలిజాల వెంకన్న, మండల కార్యదర్శి మలికంటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు సలికంటి అంజయ్య,మండల ప్రధాన కార్యదర్శి బందారపు వెంకన్న, మలికంటి చంద్రశేఖర్ మరియు చిట్టిమల్ల కోటయ్య , చేతరాజు దాసు బాలనారి తదితరులు పాల్గొన్నారు.

# పంటలపై రైతులకు అవగాహన కలిగిఉండాలి

**-ఉద్యన శాఖ అధికారి నగేష్**

కల్లూరు/జనవరి21(జర్నలిస్ట్ వార్త): పంటలపై రైతులకు అవగాహన కలిగిఉండాలని ఉద్యన శాఖ అధికారి నగేష్ అన్నారు. మంగళవారం కల్లూరు మండల కేంద్రము లో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామిడి, మల్బరి పంటలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పట్టు పరిశ్రమల శాఖ జిల్లా ఉపసంచాలకులు ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి పంటలకు పలు రాయితీలు అందిస్తుందని రైతులు పంటల సాగు కొరకు ముందుకు రావాలని కోరారు. ఉద్యాన శాఖ అధికారి నగేష్ ,కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాఖ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్, శాస్త్రవేత్త చైతన్య రైతులకు పలు సూచనలు తెలియచేస్తూ

మామిడి తోటలను సాగుచేసే రైతులు పూతకు ముందు, పూత దశలో సరియైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన పూత ఆలస్యంగా రావడం మామిడిలో పూత సాధారణంగా డిసెంబర్ నెల ఆఖరి వారంలో వస్తుంది.

పూత దశలో ఎక్కువగా బూడిదరంగు తెగులు ఆశిస్తుంది. లేత ఆకులు, పూత కాండం, పూలమీద, చిరు పిందెల మీద తెల్లని పౌడర్ లాంటి బూజు చేరుతుంది. ఇదే బూడిద తెగులు. ఇది ఎక్కువగా రాత్రిపూట చల్లగా, పగలు వేడి ఎక్కువగా ఉన్నప్పుడు ఆశిస్తుంది. దీని వల్ల పూత, కాత రాలిపోతుంది. దీని నివారణ కోసం మొగ్గలు కనిపించే దశలో లీటరు నీటికి 3 గ్రాముల గంధకం కలిపి పిచికారీ చేయాలి. పూత దశలో తెగులు కనిపిస్తే హెక్సాకోనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికోనజోల్ ఒక మి.లీ. లేదా డినోకాఫ్ లేదా ట్రైడిమాల్స్ ఒక మి.లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆకుపచ్చ, పూతమాడు, నల్లమచ్చ తెగుళు మామిడి పూత సమయంలో ఆశిస్తాయి. ఆకుల మీద గోధుమరంగులో మచ్చలు ఏర్పడి క్రమంగా మచ్చలు పెరిగిపోయి ఆకులు త్వరగా పండుబారి రాలిపోతాయి రెమ్మలపైనా నల్లని మచ్చలు ఏర్పడి పూల గుత్తులు, పూలు మాడిపోతాయి. కాయలు రాలిపోతాయి.





తేనె పురుగులు ఆశించి పంటకు నష్టం కలిగిస్తాయి. తల్లి, పిల్ల పురుగులు గుంపులుగా చేరి లేత ఆకులను, పూత కాండాలు, పూలు, లేత పిందెల నుంచి రసం పీల్చుతాయి. లేత ఆకులను ఆశించినప్పుడు ఆకుల చివర్ల మాడిపోతాయి. పూత మాడిపోతుంది. పిందెలు బలహీనపడి రాలిపోతాయి. అంతేకాకుండా ఈ పురుగు తేనెలాంటి తియ్యని పదార్థాన్ని విసర్జిం చడం వల్ల ఆకులు, కాండలు, కాయలపై మసిపొర ఏర్పడుతుంది. వీటి నివారణకు 1.5 మి.లీ. మోనోక్రొటోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి తెలియ చేసారు.

ఈ కార్యక్రమంలో డ్రిప్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం. లక్ష్మణ్, టి సుమన్, డి సురేష్, రైతులు కాటంనేని రమణయ్య,జక్కంపూడి కిషోర్, అనుమోలా వెంకటేశ్వరరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, సత్యం శ్రీనివాసరావు తదితర రైతులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి






**- కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

వరంగల్/జనవరి 21(జర్నలిస్ట్ వార్త): గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వరం

**- టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల**



బోథ్ /జనవరి21(జర్నలిస్ట్ వార్త): భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వరం లాంటిదని టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ అన్నారు. గతంలో టిపిసిసి చీఫ్ గా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి తన పాదయాత్రలో పేదల్ని కలుస్తున్న సమయంలో భూమిలేని నిరుపేదలు అయ్యా భూమి ఉన్నవారికి రైతు భరోసా పేరుతో డబ్బులు ఇస్తున్నారు, భూమిలేని పేద ప్రజలకు సంవత్సరానికి 12వేల రూపాయలు, ఇందిరమ్మ ఆత్మ భరోసా పేరుతో అందజేయానున్నారు. భారతదేశ చరిత్రలోనే చెప్పుకోదగ్గ పథకాలు కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తుండన్నారు. రేషన్ కార్డులు అనేవి గతంలో నిరంతర ప్రక్రియగా ఉండేవని, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని ఇకనుండి రేషన్ కార్డులు అనేవి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అంత మంచి పథకాలు తీసుకొచ్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి, అదిలాబాద్ ఇన్చార్జి మినిస్టర్ సీతక్క కి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జిహెచ్ఎంసి మేయర్‌పై అవిశ్వాసం?

హైదరాబాద్,జనవరి 21(జర్నలిస్ట్ వార్త): :జీహెచ్ఎంసి లో కార్పొరేటర్ల రాజకీయాలు రసవత్తరం గా మారాయి. నగర మేయర్‌పై అవిశ్వాసం పె ట్టబోతున్నారనేది ఇప్పుడు గ్రేటర్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారి ంది. ఓ వైపు నగర మేయర్‌పై అవిశ్వాసంపై బీఆర్ఎ స్ నాయకులు చర్చించకుంటుండగా%ఞ% మ రో వైపు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిజంగా మే యర్‌పై అవిశ్వాసం పెడితే మేము బేషరతు గా అవిశ్వాసానికి మద్దతిస్తామంటూ బీజెపి కి చెందిన కొందరు కార్పొరేటర్లు ప్రకటించా రు. ఇంకోవైపు అవిశ్వాసం పెడితే ఓడుతారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇదిలా ఉండగా%ఞ% బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే, నగరంలో కీలక రాజకీయనేత తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో బిఆర్ఎస్ నేతల రహస్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్‌పై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టడానికి గల అవకాశాలపై చర్చించినట్లు తెలిసింది. ప్రస్తుతం అవిశ్వాసం పెడితే.. ఎవరి బలమెంత..? ఎవరు ఏమి చేశారనేది నగర ప్రజలకు తెలుస్తుందని, తద్వారా పార్టీకి పూర్తిస్థాయిలో






మద్దతు వచ్చే అవకాశాలుంటాయని, వాటన్నింటిని రానున్న ఎన్నికల్లో ప్రజల ముందుకు తీసుకెళ్ళొచ్చని పార్టీ నేతలు అభిప్రాయ పడినట్లు తెలిసింది.కాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని తాము పలుమార్లు ప్రజలకు వివరిస్తూ వస్తున్నామని, ఇప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్.. తాము కాంగ్రెస్‌కు వ్యతిరేకమని చెప్పాలంటే మేయర్‌పై అవిశ్వా స తీర్మానం ప్రవేశపెట్టాలని బిజెపి కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రె స్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి పనిచేస్తాయనే దానికి మేయర్ అవిశ్వాస తీర్మానంతో తేటతెల్లమవుతుందనీ, ప్రజల కు ఎవరెవరు ఏ మేరకు నిజాయితీగా వ్యవహరిస్తారో ఈ తీర్మానంతో వెల్లడవుతుందని శ్రావణ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జీహెచ్ఎంసిలో అధికారికంగా ముగ్గురు కార్పొరేటర్లు మాత్రమే ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టగానే, బీఆర్ఎస్, బీజెపిల నుంచి పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి చేరారు. అయితే, అవిశ్వాసం తీర్మానం విషయం ప్రచారంలోకి రాగానే పలువురు పార్టీ మా రిన వారు జిహెచ్ఎంసి చట్టం తెలిసిన వారిని సంప్రదిస్తూ.. అవిశ్వాస తీర్మానం ప్రక్రియ ఎలా జరుగుతుందనేది వాకబు చేస్తున్నా రు.

# పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

**ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



హైదరాబాద్జనవరి 21(జర్నలిస్ట్ వార్త): , ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని అన్నారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.ఎన్నికల ముందు హామీలిస్తం.. అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా.. పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని.. అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు.. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ గుండాల రాజ్యం


**సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపాటు**

హైదరాబాద్,జనవరి 21(జర్నలిస్ట్ వార్త): నల్లగొండ జిల్లాలో పోలీస్, కాంగ్రెస్ గుండాల రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహా పార్టీ శ్రేణుల అరెస్ట్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది. కేటీఆర్ ఫొటోచూసినా గులాబీ రంగు చూసినా వెంకట్ రెడ్డికి భయమవుతున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలను వదిలి కావాలనే మున్సిపాలిటీ అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చించేశారు. మంత్రి వెంకట్ రెడ్డి సోయిలో లేకుండా ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ÷ంకట్ రెడ్డి మాటలు విని డ్యూటీ చేస్తే అధికారులు ఇబ్బందులు పడుతారన్నారు. పోలీస్ రాజ్యం అమలు చేస్తే చూస్తూ ఊరుకోం. పాలన ఇలానే కొనసాగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మంత్రి స్వయంగా ఫోన్ చేసి మాపై కార్యకర్తలను ఉసిగొల్పుతున్నాడు. మున్సిపాలిటీ లో కాంగ్రెస్ నాయకులకు ఏం పని అని ప్రశ్నించారు. చిల్లర దాడులు మమ్మల్ని ఆపలేవన్నారు. కాంగ్రెస్ పాపాల పుట్ట పలుగుతుంది. కాంగ్రెస్ రహిత తెలంగాణా కోసం నల్లగొండ నుంచే ఉద్యమం మొదలవుతుందన్నారు. కాంగ్రెస్ హఠావో తెలంగాణా



బచావో నినాదం మొదలైంది. గుర్తుపెట్టుకోండి ..ఇప్పటికైనా మారకపోతే కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదన్నారు. గ్రామ సభల్లో కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడుతుంది. రెండు సార్లు ప్రజల దరఖాస్తులు తీసుకుని బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాల పై ప్రజల తిరుగుబడటం ఖాయమన్నారు.

# మహారాణి యేసుబాయిగా రష్మిక.. స్టన్నింగ్ లుక్




భారతీయ చరిత్రలో మహారాజ శంభాజీ బోంస్లే వ్యక్తిత్వం, వీరోచిత గాధలు ప్రధాన అంశాలుగా హైలెట్ అయ్యాయి. ఈ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని "చావా" అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమా ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ జీవిత కథను తెలుపుతోంది. అతని ధైర్యం, త్యాగం, దేశభక్తిని ఈ చిత్రంలో ప్రతిబింబించనున్నారు. ప్రముఖ నటుడు విక్కీ కౌశల్ శంభాజీ పాత్రలో నటిస్తుండగా, అక్షయే ఖన్నా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. దినేష్ విజన్ నిర్మాణంలో మ్యాడ్ డాక్ ఫిల్మ్స్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్ర ట్రైలర్ జనవరి 12న విడుదల కానుండగా, సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. హిస్టారికల్ డ్రామాలో ఉన్న డిటైలింగ్, గ్రాండియర్ విజువల్స్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని మేకర్స్ అంటున్నారు. రెహమాన్ సంగీతం ఈ సినిమాకు మరింత హైలైట్‌గా నిలవనుంది. ఇక శంభాజీ జీవితంలో అతని భార్య యేసుబాయి పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉందో సినిమా ద్వారా ఆవిష్కరించనున్నారు. ఇటీవల కాలంలో రష్మిక మందన్న వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతోంది. పుష్ప 2 లో ఆమె నటన ప్రేక్షకులను ఉర్రూతలూగించగా, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. ఇప్పుడు చావాలో ఆమె పాత్ర కూడా చిత్రానికి ప్రాణం పోసేలా ఉంటుందని చెబుతున్నారు. హిస్టారికల్ డ్రామాలో నటించడం రష్మికకు కొత్త అనుభవం. ఆమె అందించిన నటన, హావభావాలు సినిమా బలాన్ని మరింత పెంచుతాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. యేసుబాయి పాత్రలో రష్మిక మందన్న కొత్తగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటీవల విడుదల చేసిన పోస్టర్ లో ఆమె లుక్ అందర్నీ ఆకట్టుకుంది. రాజసంగా అలంకరించిన ఆమెను చూస్తుంటే, ఒక మహారాణి ఆత్మవిశ్వాసం, సంస్కారం స్పష్టంగా ప్రతిఫలించింది. ఆమె ధరించిన దుస్తులు, ఆభరణాలు హిస్టారికల్ అక్షరాల్లో వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయి. ఆ పోస్టర్ చూసిన వెంటనే యేసుబాయి పాత్రపై ప్రేక్షకులలో ఒక కొత్త ఆసక్తి పెరిగింది. చావా సినిమా చరిత్రలో కీలకమైన పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకునేందుకు సిద్ధంగా ఉందని అనిపిస్తోంది. ఈ సినిమా విజువల్స్, కథ, రష్మిక పాత్ర చిత్రణ ప్రేక్షకులను ఉర్రూతలూగించనుంది. రష్మిక తన పాత్రకు ఏ విధంగా ప్రాణం పోస్తుందో, ఆమె నటన ఈ సినిమా విజయానికి ఎంత పెద్ద శక్తిని అందిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా, హిస్టారికల్ డ్రామాలలో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జ్



కత్తిపోట్లకు గురైన బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ముంబయి లీలావతి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కాసేపటి క్రితం ఆయన ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిపోయారు. కాగా, ఈ నెల 16న బాంద్రాలోని సైఫ్ నివాసంలో దుండగుడు కత్తితో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సైఫ్ ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించిన ఆగంతుకుడు ఆయనపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ఐదు రోజుల పాటు లీలావతి ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. సైఫ్ కోలుకోవడంతో ఈరోజు ఆయనను వైద్యులు డిశ్చార్జ్ చేశారు. ఇక సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన నిందితుడిని ముంబయి పోలీసులు ఆదివారం నాడు థానేలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు బంగ్లాదేశ్‌కు చెందిన షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్‌గా పోలీసులు గుర్తించారు. అయితే, అతడు తన పేరు మార్చుకుని, అక్రమంగా ఇండియాలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం నాడు అధికారులు సైఫ్ నివాసాన్ని సందర్శించి క్రైమ్ సీన్‌ను రీక్రియేట్ చేశారు.

# నేరుగా ఓటీటీకి వచ్చేస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్!




ఓటీటీ ఆడియన్స్ ను పలకరించడానికి ఇప్పుడు మరో సస్పెన్స్ థ్రిల్లర్ రెడీ అవుతోంది. ఆ సినిమా పేరే 'వైఫ్ ఆఫ్'. రాహుల్ తమడ–సాయిదీప్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి భాను దర్శకత్వం వహించాడు. థియేటర్లలోనే ఈ సినిమాను విడుదల చేయాలనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ఓటీటీకి వదులుతున్నారు. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'ఈటీవీ విన్' సొంతం చేసుకుంది. నేరుగా ఈటీవీ విన్ నుంచి ప్రేక్షకులను ఈ సినిమా పలకరించనుంది. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలవుతుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ, అందుకు సంబంధించిన పోస్టర్ ను వదిలారు. దివ్యశ్రీ– అభినవ్ మణికంఠ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాలో... నిఖిల్, సాయిశ్వేత, వీర్, కిరణ్ ఇతర పాత్రలలో కనిపించనున్నారు. కథ విషయానికి వస్తే... 'అవని' తన బావకి మనసిస్తుంది. అతనితో తన జీవితం అందంగా సాగిపోతుందని భావిస్తుంది. అయితే వివాహమైన దగ్గర నుంచి అతను అవనిని హింసిస్తూ ఉంటాడు. అతని ఆగడాలు అంతకంతకూ శృతిమించిపోతూ ఉంటాయి. అప్పుడు అవని ఏం చేస్తుంది? ఆ తరువాత ఏం జరుగుతుంది? అనేది కథ.

# బాలయ్య తో తాండవం కృష్ణానదిలోనే ప్లాన్ ?



నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ తాడవం శర వేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న సంగతి తెలిసిందే. డాకు మహారాజ్% రిలీజ్ తో సంబంధం లేకుండా బాలయ్య తాండవాన్ని పట్టాలెక్కించి బిజీ అయ్యారు. ఇప్పటికే తొలి షెడ్యూల్ కూడా పూర్తయింది. ఆర్ ఎఫ్ సీలో బాలయ్య సహా ప్రధాన తారాగణంపై కీలక యాక్షన్ వేశాలు చిత్రీకరించారు. అటుపై రెండవ షెడ్యూల్ కూడా హైదరాబాద్ లోనే పట్టా లెక్కించారు. దీనిలో భాగంగా బాలయ్య పై కొన్ని సోలో సన్నివేశాలు చిత్రీకరించారు. తాజాగా తదుపరి షెడ్యూల్ కి బోయపాటి రంగం సిద్దం చేస్తున్నారు. దీనిలో భాగంగా బోయపాటి అండ్ కో లోకేషన్ల వేటలో పడింది. ఈ షెడ్యూల్ లో కొన్ని కీలక సన్నివేశాలను కృష్ణాజిల్లా పరివాహక ప్రాంతంలో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పర్యటించి అక్కడ లోకేషన్లను చూసారు. నందిగామ నియోజక వర్గం చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామం వద్ద కృష్ణానదీ ప్రాంతాన్ని పరిశీలించారు. సెలయేరు..కొండగుట్టలతో నిండియన ఎంతో ఆహ్లాదాకరమైన వాతావరణం. ఆ ప్రాంతంలో సమీప విలేజ్ అన్ని ఎంతో సహజసిద్దంగా ఏర్పడ్డాయి. బోయపాటితో పాటు ఆర్ట్ విభాగానికి సంబంధించిన వారు ఉన్నారు. అంతా ఒకే అనుకుంటే గనుక తదుపరి షెడ్యూల్ ఇక్కడే మొదలవుతుందని తెలుస్తోంది. సరిగ్గా కృష్ణానది మధ్యలో బోయపాటి భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇలాంటి ప్రదేశాల్లో యాక్షన్ సన్నివేశాల్ని తీర్చి దిద్దడంలో బోయపాటి స్పెషలిస్ట్. అలాంటి సన్నివేశాలతో అభిమానుల్లో ఊపు తేవడం అన్నది బోయపాటి ప్రత్యేకత. జయజానకి నాయకలోనూ హీరో సాయి శ్రీనివాస్ తో కృష్ణానదీ ప్రాంతంలోనే ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించి సినిమాకి హైలైట్ గా చేసిన సంగతి తెలిసిందే. అలాంటిది బాలయ్య తో యాక్షన సీన్ అంటే మామూలుగా ఉంటుందా.

# జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ కమిషనరేట్ లో మాధవీలత ఫిర్యాదు



టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ పోలీసులకు సినీ నటి మాధవీలత ఫిర్యాదు చేశారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కు వెళ్లిన ఆమె... జేసీపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ... జేసీ ప్రభాకర్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలతో తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని చెప్పారు. సినిమా హీరోయిన్లు, మహిళలపై అసభ్యకరంగా మాట్లాడి... ఆ తర్వాత క్షమాపణ చెబితే సరిపోతుందా? అని ప్రశ్నించారు. జేసీ వ్యవహరించిన తీరుతో తన కుటుంబ సభ్యులు కూడా భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. సీనియర్ రాజకీయ నాయకుడైన జేసీ ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు.

అసలేం జరిగిందంటే..?

న్యూ ఇయర్ సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి తాడిపత్రిలోని జేసీ పార్క్ లో పట్టణంలోని మహిళల కోసం ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో మహిళల కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ కు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళలు హాజరుకావద్దని చెబుతూ మాధవీలత సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేసింది. జేసీ పార్క్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటాయని... మహిళలు అక్కడకు వెళ్లవద్దని సూచించింది. దీంతో, ఆమెపై జేసీ విరుచుకుపడ్డారు. మాధవీలతను ఒక ప్రాస్టిట్యూట్ అని సంబోధించారు. ఆ తర్వాత తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పారు.

# అనుపమ కెరీర్ మళ్లీ రివర్స్ అవుతోందా?




మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. కెరీర్ ముగిసింది అనుకుంటోన్న సమయంలో 'రౌడీ బోయ్స్' తో ఒక్కసారిగా ఫేమస్ అయింది. ఇండస్ట్రీలో మడి కట్టుకుని కూర్చుం టే పనవ్వదని భావించిన అమ్మడు తనలో సిసలైన నటిని తట్టి లేపి సంచలమైంది. అప్పటి నుంచి మాలీవుడ్ అందానికి తిరుగులేదు. గత ఏడాది 'టిల్లు స్క్వేర్' తో గ్రాండ్ సక్సెస్ అందుకుంది. ఆ సినిమా వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అయితే ఈ సక్సెస్ టాలీవుడ్ కంటే ఇతర భాషల్లోనే ఎక్కువగా అవకాశాలు తెచ్చి పెట్టినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమ్మడి లైనప్ చూస్తే తెలుగు కంటే మాలీవుడ్, కోలీవుడ్ లోనే ఎక్కువగా సినిమాలు చేస్తోంది. తెలుగులో 'పరదా'లో నటిస్తోంది. ఇది లేడీ ఓరియేంటెడ్ చిత్రం. ఈ సినిమా సక్సెస్ అయితే గనుక అనుపమ కెరీర్ మరో కొత్త టర్నింగ్ తీసుకుంటుంది. సోలో నాయికగా మరిన్ని అవకాశాలు అందు కోవడానికి ఛాన్స్ ఉంది. ఇక మాలీవుడ్ లో మూడు సినిమాలు...కోలీవుడ్ లో మూడు సినిమాలు ఏక కాలంలో చేస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వాటి విజయాలు అనుపమ కెరీర్ని ఆయా పరిశ్రమల్లో మరింత స్ట్రాంగ్ చేసే అవకాశం ఉంది. అయితే వచ్చిన చిక్కేంటి? అంటే అమ్మడు టాలీవుడ్ లో సూపర్ హీరోయిన్ గా వెలిగిపోవాలని కలలు కంటోంది. ఇతర భాషల తరహాలో తెలుగులో మాత్రం బిజీ అవ్వడం లేదు. రెండు..మూడు సినిమాలు చేయడం మినహా కంటున్యూగా కమిట్ అవ్వలేకపోతుంది. 2024లో 'టిల్లుస్క్వేర్' చేసింది. అంతకు ముందు ఏడాది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి. 'టిల్లు స్క్వేర్' తర్వాత వరుసగా తెలుగు సినిమాలకు సైన్ చేస్తుంది అనుకుంటే? అందకు భిన్నంగా ఇతర భాషల్లో బిజీ అయింది. ఎక్కడైనా నటి బిజీగా ఉంటే సంతోషించే అభిమానులెంతో మంది.